# <u>పత్రికా ప్రకటన</u>

**తేదీ.23-01-2017.**

## <u>మైనర్ బాలురతో నిరసన కార్యక్రమం నిర్వహించడం చట్టరీత్యా నేరం</u>

సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి నందు మధురానగర్ రైల్వే గేటు సమీపంలో ఉన్న ఒక మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ ది. 22. 01. 2017న మధురానగర్‌లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నిర్వహకులు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఆర్గనైజర్లు సుమారు 10 మంది "పసి పిల్లలతో" ఈ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మైనర్ బాలురతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చట్ట ప్రకారం నేరం కావడం వలన యువజన సమాఖ్య నిర్వహకులైన నగర కార్యదర్శి వీరాంజనేయులు అలియాస్ స్వామితో పాటు శివ, మురళి, కోటి మరియు కార్యక్రమంలో పాల్గొన్న "పసి పిల్లల" తల్లిదండ్రులపై **<u>జువైనల్ జస్టీస్ కేర్ & ప్రొటక్షన్ చట్టం</u>** క్రింద చట్టరిత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని నార్తు జోన్ ఎ.సి.పి శ్రీ శ్రావణీ గారు తెలియచేసినారు.

కావున ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేస్తూ, ఇటువంటి కార్యక్రమాలకు పిల్లలను ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

--xx--